# నవభూమి



## జిల్లా అనుబంధం

26 ఆగస్టు,2025 మంగళవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in




# కౌజు పిట్టలు పెంచాలి - ఆదాయం పొందాలి

## ❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి–** లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేష గిరినగర్ గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన దుర్గాంబిక గ్రామ సంఘంలోని అరుణోదయ గ్రామ సమాఖ్యలోని ప్రణజ కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సోమవారం సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను ప్రారంభించినందుకు మహిళా సంఘాలను అభినందించారు. ప్రతి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా కౌజు పిట్టలను పెంచుకోవాలని, దాని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి 40 రోజులకు ఒక్కసారి వీటిని అమ్ముకోవచ్చని, మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు.

అనంతరం చేపల పెంపక యూనిట్‌ను పరిశీలించి వారికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వారి క్షేత్రాన్ని సందర్శించి, వారు పండిస్తున్న అన్ని రకాల కూరగాయల తోటలను పరిశీలించారు. జిల్లాలో కనీసం 10 గుంటల స్థలం కలిగిన ప్రతి మహిళా రైతు కూరగాయల సాగు ప్రారంభించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులు (జిఐ వైరు, ఎదురు గడలు,పాలిథిన్ పేపర్, విత్తనాలు,పెన్సింగ్) వివరాలతో తక్కువ ఖర్చుతో డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా జిల్లాలో 1000 మంది మహిళా రైతులకు అవగాహన



కల్పించాలని సూచించారు.

పైలట్ ప్రాజెక్ట్‌గా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రైతు వేదికలో కూరగాయల సాగు,మునగ సాగు,కొర్రమీను చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి పర్యవేక్షించాలని సూచించారు. తరువాత సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో కొర్రమీను చేపల యూనిట్‌ను నిర్వహిస్తున్న మండే స్రవంతిని కలెక్టర్ అభినందించారు. అక్కడే కూరగాయలు, కౌజు పిట్టల పెంపకం చేపడితే అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, సుజాతనగర్ యం.పి.డి.ఓయం.ఆర్.ఓ, లక్ష్మీదేవిపల్లి యం.పి.డి.ఓ, ఎపియం ఫాం, రెండు మండల ఎపియంలు, సిసిలు పాల్గొన్నారు.

# ఏసిబి వలలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్

## ❑ రూ.25 వేలు లంచం తీసుకుంటూ ఉండగా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ రమేష్




**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు లక్ష్మీదేవిపల్లి మండలం బంగారుచెలక లోని ఫర్టిలైజర్ షాప్ యజమాని నుండీ విద్యానగర్ లోని తన కార్యాలయంలో రూ.25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. యూరియా అమ్మకాల కోసం ఫామ్ ఓ లేదంటూ షోకాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపసంహరించు



కునేందుకు రూ.25 వేలు లంచం సోమవారం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పీ వై.రమేష్ బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వైరమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఏసీబీ యాక్టివ్ గా ఉందని సక్రమమైన పని అయితే ఏసీబీ చేస్తుందని ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కాగా అప్పటి వరకు ఉన్నతాధికారితో పాటు సుజాత్ నగర్ పర్యటనలో ఉండగా ఆయనతోపాటు పర్యటిస్తూనే లంచం తీసుకునేందుకు అసిస్టెంట్ డైరెక్టర్ త్వరగా ఆఫీస్ కి వచ్చి ఏసీబీకి చిక్కారు.



# 13 మంది సైబర్ నేరస్తుల అరెస్ట్

## ❑ వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** సైబర్ నేరాలకు పాల్పడుతూ జనం జేబులు గుల్ల చేస్తున్న 13 మంది సైబర్ నేరస్తులను జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ప్రకటనలో వెల్లడించారు. రెండు రోజుల క్రితం నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో కి అందిన ఫిర్యాదుల మేరకు టేకులపల్లి పోలీసులు జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు సంయుక్తంగా ఆదివారం మధ్యాహ్నం టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఉన్న 13 మందిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే టేకులపల్లిలో మీసేవ కేంద్రాన్ని నడుపుతున్న బోడ శ్రీధర్ అనే వ్యక్తికి టెలిగ్రామ్ యాప్ ద్వారా పరిచయమైన సైబర్ నేల గాళ్లు ఇతరులకు నగదును బదిలీ చేస్తే కమిషన్ ఇస్తానని చెప్పడంతో ఇతనితోపాటు టేకులపల్లి మండలానికి మండలానికి చెందిన మరో 12 మంది విద్యావంతులైన యువకులను నకిలీ పత్రాలతో 60 కరెంట్ అకౌంట్లను తెరిచి ఇతర బ్యాంకుల ఖాతాల్లోకి నగదును పంపిస్తూ కమిషన్ పొందుతూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. గత ఆరు నెలలుగా మొత్తం 8.5 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్టు పోలీసులు గుర్తించారు. వీరి వద్ద నుండి 12 సెల్ ఫోన్లు ఒక బ్యాంక్ పాస్బుక్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. దేశవ్యాప్తంగా వీరి బ్యాంక్ ఖాతాలపై 108 ఫిర్యాదులు అందాయి. అరెస్ట్ అయిన వారిలో బోడ శ్రీధర్ తో పాటు టేకులపల్లి మండలం చెందిన బోడ రాజేష్,బోడ రాజన్న,బానోతు జగదీష్, తేజవత్ నరేష్,పవన్ కళ్యాణ్, భూక్య వీరన్న,జాటోతు నరేష్, బోడ జంపన్న,బోడ రాజారాం, భూక్య ప్రవీణ్,మాలోతు ప్రవీణ్, భరత కృష్ణ,లను అరెస్టు చేశారు. సైబర్ నేరగాళ్లను పట్టుకున్న టేకులపల్లి సిఐ బి. సత్యనారాయణ,ఎస్.ఐ.ఏ రాజేందర్,సైబర్ క్రైమ్ సీఐ జితేందర్ లను ఎస్పీ అభినందించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయకుల ఖాతాల నుండి డబ్బులు కాజేయాలని చూస్తున్నారని సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఇలాంటి నేరాలకు పాల్పడితే చట్టరిచే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ పి హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురై నగదు కోల్పోతే వెంటనే 1930కు ఫిర్యాదు చేస్తే కోల్పోయిన నగదును తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఎస్పీ వివరించారు.

# కామాంధులను గుర్తించిన పోలీసులు

**కొత్తగూడెం, ఆగస్ట్ 25, నవభూమి ప్రతినిధి :** గిరిజన బాలికపై సామూహిక అత్యాచారం కేసులో ఇద్దరు నిందితులను జిల్లా పోలీసులు గుర్తించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గిరిజన బాలికపై అత్యాచారం జరిగిన ప్రదేశం ఎక్కడో ఖచ్చితంగా బాలిక చెప్పలేక పోవడంతో అత్యాచారం జరిగిన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ దని పోలీసులు భావించి బాలిక దొరికిన ప్రదేశం పాల్వంచ రూరల్ పోలీసులు జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. ఇప్పుడు ఇద్దరు నిందితులు లక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండకు చెందిన వారీగా గుర్తించారు. వాళ్ళు వాడిన ఇంజన్ ఆయిల్ కొనుగోలు చేసే వారని తెలిసింది

# కస్తూరిబా గాంధీ పాఠశాలను సందర్శించిన చైల్డ్ డెవలప్మెంట్ అధికారి



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు25:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారితులసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సరితను సమస్యలను అడిగి తెలుసు కున్నారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు.విద్యార్థులు కష్టపడిచదువుకొని పాఠశాలకుమంచిపేరు తేవాలన్నారు. స్పెషల్ అధికారి సరితకు, ఉపాధ్యాయు లకు పలు సలహాలు,సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,పాఠశాల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పరి శీలించాలన్నారు.క్రొత్తగా ఈవిద్యా సంవ త్సరం పాఠశాలలో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బెడ్ షీట్లను అందించారు.పాఠశాలకు మంజూరైన సివిల్ వర్క్స్ ను మొదలుపెట్టి త్వరగా పూర్తిచేయాలని గుత్తేదారునికి సూచించా రు.వర్షాకాలం సీజనల్ వ్యాధులు సోక కుండా ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# ప్రైవేట్ ఆర్ఎంపి క్లినిక్‌లను తనిఖీ చేసిన వైద్యాధికారి.. స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్టు వెల్లడి

**జూలూరుపాడు, ఆగస్ట్ 25 (నవభూమి ప్రతినిధి)-** వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బానోత్ వెంకటేశ్వర్లు సోమవారం మండల కేంద్రంలోని ప్రైవేట్ మెడికల్ క్లినిక్ (ఆర్ ఎం పి/పి ఎం పి) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వారు వినియోగిస్తున్న ఔషధాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అర్హతకు మించి అధిక ప్రభావం కలిగిన స్టెరాయిడ్స్,బ్రాడ్ స్పెక్ట్రమ్ యాంటీబయాటిక్స్,ఓరల్ హార్మోనల్ పిల్స్ ను రోగులకు వినియోగిస్తున్నారు. ఇవి సాధారణ రోగాలకు అవసరం లేదని వీటి వాడకం వల్ల దీర్ఘకాలంలో మనిషి ఆరోగ్యానికి చేటు చేస్తాయని వెల్లడించారు. స్థాయికి మించిన వైద్యం చేసి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని దీనిపై ఉన్నత అధికారులకు పిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అనారోగ్యం పాలైనపుడు అర్హత లేని వైద్యం జోలికి పోకుండా మండలంలో ప్రజారోగ్య రక్షణకు ప్రభుత్వ వైద్యశాఖ సేవలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు

# డీలర్ల కమిషన్ వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి

**ఏనుకూరు, నవభూమి, ఆగస్టు 25:** ప్రభుత్వం రేషన్ డీలర్ ఇచ్చే కమిషన్ వెంటనే విడుదల చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లూరు భద్రయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలర్లంతా కలిసి సోమవారం తాసిల్దార్ శేషగిరిరావు కు వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు కమిషన్ పడక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆయన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా కాకుండా పాత పద్ధతిలోనే డీలర్ల కమిషన్ నేరుగా వారి ఖాతాల్లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి భానోతు లచ్చు మండల డీలర్లు పాల్గొన్నారు.



# యూరియా సరఫరా పెంచి కొరత నివారించాలి

■ ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండవర్తి గోవిందరావు

**చింతకాని, నవభూమి ఆగస్టు 25 -** కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా పెంచి రాష్ట్రంలోని కొరతని నివారించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండవర్తి గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభ మవడంతో వర్షాలు కూడా సమృద్ధిగా కురవడంతో రైతులు యూరియా వాడకం విరివిగా పెరిగిందని యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరుతూ ప్రధాని మోడీ కేవలం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి రైతులకు అవగాహన కల్పించకుండా రాష్ట్రాలకు కేటాయింపుల్లో 30శాతం తగ్గించి సరఫరా చేయడం వల్లే నేడు ఈ పరిస్థితి ఏర్పడి రైతులు ఆందోళనకు గురవుతన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని తక్షణమే యూరియా సరఫరా పెంచాలన్నారు. రామగుండం ఫ్యాక్టరీని తెరిచి ఎరువుల సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.



లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, గౌరవ అధ్యక్షులు ఏపూరి రవింద్రబాబు, జిల్లా నాయకులు పావులూరి మల్లిఖార్జునరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, నాయకులు కొండపర్తి బాలాజీ, కన్నెబోయిన నర్సింహారావు, గోగుల ఆది, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, కొల్లి రవి మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ తదితరులు పాల్గొన్నారు

# ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు.జిల్లాలోని 21 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీకి తరగతుల ప్రారంభించడానికి ప్రభుత్వము నుండి అనుమతి వచ్చిన సందర్భంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఈ 21 పాఠశాలల పరిధిలోని నాలుగు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీ ప్రైమరీ తరగతులలో జరిపించడానికి మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ పిల్లలకు కావలసిన యూనిఫామ్, పుస్తకాలు, క్రీడా పరికరాలు, అందించనున్నామని, పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలని అన్నారు. ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి వారికి కావలసిన వైద్య




సహాయం కూడా అందించడానికి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పిల్లలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో మండల విద్యాశాఖ అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, ప్రతి పాఠశాలలో కనీసం 20 మంది పిల్లలు ఉండేటట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసి పిల్లలను ఒక పండగ వాతావరణం లో పాఠశాలల్లో చేర్పించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లేనినా, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రం పెంచిన వేతనాలను చెల్లించాలి

■ కలెక్టరేట్‌ను ముట్టడించిన ఆశాలు

■ సిఐటియు జిల్లా కోశాధికారి పద్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ డిమాండ్



**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏవో కు ఇచ్చారు. పూణెం ఝాన్సీ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిక్స్డ వేతనం 18 వేల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేశారన్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఒక వైపు ఆశాలకు అదనపు పని భారం మోపుతూ మరోవైపు వేతనాలు పెంచే విషయంలో ఇచ్చిన వాగ్దానం కూడా



అమలు చేయకుండా దాటవేస్తు ఇప్పటిదాకా తున్న పారితోషకాన్ని తగ్గించాలనే నిర్ణయం చేయబడడం సరైనది కాదని తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ చలో కమిషనర్ ఆఫీస్ ముట్టడి సందర్భంగా ఆశలకు ఫిక్స్డ వేతనం 18000 ఇస్తానని మట్టి ఖర్చులు 50 వేలు ఇస్తానని ప్రమాద బీమా 50 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చి ఆ హామీ ఇంతవరకు అమలు చేయటం లేదని అన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఆశా వర్కర్లకు 62 ఏళ్ల వరకు పని భద్రత కల్పిస్తూ, రిటైర్మెంట్ తర్వాత లక్షా యాభై వేల గ్రాట్యూటీ ఇస్తూ, నూటా ఎనబై రోజుల(6 నెలలు) పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తున్నారన్నారు. మరి మన రాష్ట్రంలో కూడా అదే పని చేస్తున్న ఆశా వర్కర్లకు పై హామీలు ఎందుకు ఇవ్వడం లేదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు తాను ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్డ వేతనం ఇవ్వాలని, కేంద్రం పెంచిన జీవిత ఇవ్వాలని పారితోషకాలను తగ్గించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఏఎన్సి, పిఎన్సీ టార్గెట్లను రద్దు చేయాలని సబ్ సెంటర్ పీహెచ్ సి డ్యూటీలు చేయించరాదని డిమాండ్ చేశారు. అనంతరం ఆశాలు ఏఓ కి వినతి ప్రభుత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి,సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు నబి, కార్యదర్శులు కే సత్య, గద్దెల శ్రీనివాస్, ఆశా జిల్లా నాయకులు జయ రుక్మిణి, మనీలా, సుశీల, సుగుణ, హైమావతి, సుజాత, ఉష, భారతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# నెలవారీగా కమిషన్ జమ చేయండి

### ప్రభుత్వానికి వివిఎల్ డిమాండ్



**చింతకాని, నవభూమి, ఆగస్టు 25:** రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ను నెలవారి డీలర్ల ఖాతాలో జమ చేయాలని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు వంకాయలపాటి వెంకట లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కమిషన్ నెలవారి అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నెలలుగా రేషన్ కమిషన్ అందకపోవడంతో రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. పేదవారైనా రేషన్ డీలర్లు నెలవారి కమిషన్ రాకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కుటుంబాలు దిన దిన గండంగా గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ డీలర్ల పరిస్థితి చూస్తే కడుపు తర్కపోతున్నదని ప్రభుత్వం వెంటనే ఐదు నెలల రేషన్ కమిషన్ను అందజేసి రేషన్ డీలర్ల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం కార్యదర్శి పరచగాని తిరుపతి, మండల రేషన్ డీలర్లు సంకెళ్ల పాపారావు, కోటి లక్ష్మి, కొల్లి రమాదేవి, పి రవీందర్, కే గోపి, ఎం పద్మ, ఎస్ కే యాకూబ్ ,బి శ్రీనివాసరావు పాల్గొన్నారు

# వెంకట్రావమ్మ మృతదేహానికి నివాళులర్పించిన కమల్ రాజ్



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 24 :** మండలపరిధిలోని శఖునవీడు మాజీ సర్పంచ్ సూరనేని వెంకటరావమ్మ (69) ఆదివారం ఉదయం మృతి చెందారు.శఖు నవీడు గ్రామానికి చెందిన తాజా మాజీ వైస్ ఎంపీపీ సురానేని రామకోటయ్య సతీమణి అయిన వెంకటరావమ్మ మృతి చెందినవార్త తెలిసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మండల టిఆర్ఎస్ నాయకులతో కలిసి వెంకట రావమ్మ భౌతికాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శలో మండల బిఆర్ఎస్ కార్యదర్శి యన్నంశ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి కవిత,మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు,మాజీ మదిరమున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు ,పార్టీ నాయకులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



**గార్ల, నవభూమి, ఆగస్టు 25:** గార్ల మండలం బుద్ధారం గ్రామంలో సోమవారం జరిగిన విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. బుద్ధారం గ్రామానికి చెందిన గౌని ముని తన పాడి గేదె మేత కోసం విడవగా గ్రామం వెలుపల ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫారం సమీపంలో మేత మేస్తూ వెళుతూ ట్రాన్స్ ఫారం తీగకు తగలడం, ఆ తీగకు విద్యుత్ ప్రసరం జరిగి ఉండటం తో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. దీని విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తంచేశారు.

# సుధాకర్‌రెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

### ■ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి



**చింతకాని, నవభూమి ఆగస్టు 25:** పేద ప్రజల కోసం నిరంతరం తపించి, కమ్యునిస్టు పార్టీని కుటుంబంగా భావించి అనువులు బాసిన క్రామేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. సోమవారం చింతకాని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యలయంలో సుధాకర్రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్మిక కర్షక పీడిత జనావళి కోసం సుధాకర్రెడ్డి త్యాగాలు వెలకట్టలేనివని స్పష్టం చేశారు. విలువలతో కూడిన రాజకీయాలే చేసి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నడిచి ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ జాతియ అధ్యక్షులుగా, రెండు సార్లు నల్గొండ పార్లమెంటు సభ్యులుగా పనిచేసి పోరాటాలు నిర్వహించిన పోరాట యోధుడు సుధాకర్ రెడ్డి అనిఅన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ ఉద్యమనిర్మాణంలో కీలకపాత్ర పోషించాడన్నారు. గొప్ప మేధావిని కోల్పోవడం భాధాకరమని ఆయన మరణం చాలా భాదకరమన్నారు. ఈ సంతావ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండవర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, కూచివుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, రైతు సంఘం జిల్లా కోశాధికారి దొబ్బల వెంగళరావు, వ్యకాస నాయకులు సింగారపు సత్యనారాయణ, గోగుల ఆది, వేముల జానకి రామయ్య, కొల్లి రవి, మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడువల్లి భాస్కర్ పాల్గొన్నారు

# పోలీసులు చట్ట ప్రకారం పని చేయాలి

### ■ సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**చింతకాని, నవభూమి, ఆగస్టు 25:** పోలీసులు చట్ట ప్రకారం పని చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నున్న నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రం చింతకానిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం బోనకల్లు మండల కార్యదర్శి కిలారు సురేష్ పంట ధ్వంసం చింతకాని పోలీసుల వైఫల్యం వల్లే జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు పోలీసులు పని చేస్తారా, చట్ట ప్రకారం పని చేస్తారా, పోలీసులు తెలుసుకోవాలని, పంట నష్టం ధ్వంసం చేసిన వారిపై రెండు రోజులలో చర్యలు తీసుకోకపోతే, పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామని, ఆ తర్వాత జరిగే పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించవలసి ఉంటుందని నున్నా నాగేశ్వరరావు పోలీసులను హెచ్చరించారు. బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు వద్ద 2016లో సిపిఎం మండల కార్యదర్శి అదే గ్రామానికి చెందిన కిలారు సురేష్ రూ. 18.50 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆ వెంటనే రూ. 14.50 లక్షలు నాగేశ్వరరావుకి సురేష్ చెల్లించారని తెలిపారు. అదే రోజు పొలం స్వాధీన అగ్రిమెంట్ ప్రకారం భూమిని సురేష్ కి నాగేశ్వరరావు స్వాధీనం చేసినట్లు తెలిపారు. అనుకున్న ప్రకారం సురేష్ మిగిలిన డబ్బులు చెల్లించుతానని నాగేశ్వరరావుకు ఎన్నిసార్లు కబురు చేసిన రాలేదన్నారు. నాగేశ్వరరావు రాకపోవడంతో జిల్లా కోర్టుకు సురేష్ వెళ్లినట్లు తెలిపారు. కోర్టు సురేష్ కు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. నాగేశ్వరరావుకి చెల్లించవలసిన మిగిలిన నగదును కోర్టులో జమ చేయాలని సురేష్ న ఆదేశించింది అని తెలిపారు. దీంతో సురేష్ కోర్టు ఆదేశాల మేరకు మిగిలిన నగదును కోర్టులో జమ చేశారని తెలిపారు. నాగేశ్వరరావుని వెంటనే సురేష్ కు రిజిస్ట్రేషన్ చేయమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అయినా నాగేశ్వరరావు రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో జూన్ 15వ తేదీన సురేష్ సాగుచేసిన పత్తి పంట ను నాగేశ్వరరావు ధ్వంసం చేసినట్లు తెలిపారు. అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. కానీ పోలీసులు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ఇది ఇలా ఉండగానే ఈనెల 23వ తేదీన పెసర పంటను, వరిని నాగేశ్వరరావు అర్ధరాత్రి సమయంలో పూర్తిగా ధ్వంసం చేశాడని తెలిపారు. దీంతో సురేష్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినా పోలీసులు స్పందించలేదన్నారు. మొదటిసారి నాగేశ్వరరావు పై పోలీసులు చర్య తీసుకొని ఉండి ఉంటే రెండవసారి పంట ధ్వంసం చేసేవాడు కాదని తెలిపారు. దీనికి కారణం పోలీసుల వైఫల్యమేనని ఆయన ఆరోపించారు. నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని పోలీసులను ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకులనుంచి ఒత్తిడి వస్తుందని చెప్పటం చట్ట విరుద్ధమన్నారు. చట్టాన్ని అమలు చేయటానికి పోలీసులు ఉన్నారా, అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు చేయటానికి పోలీసుల ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు చేయటానికి పోలీస్ స్టేషన్ ఎందుకు, పోలీసులు ఎందుకు అంటూ ఆయన ప్రశ్నించారు. చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు ప్రోత్సాహంతోనే నాగేశ్వరరావు పంటను ధ్వంసం చేసినట్టు తెలిపారు. పోలీసులు నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు రోజులలో పంట ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలని, లేనియెడల పోలీస్ స్టేషన్ ను వందలాది మందితో ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఆ తర్వాత జరిగే పరిణామాలకు పోలీసులే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమస్యను వైరా ఏసిపి, వైరా సీఐ కి కూడా వివరించినట్లు తెలిపారు. అయినా వారి నుంచి కూడా సరైన స్పందన లేదన్నారు. ఇటువంటి పరిణామాల ను చొప్పకట్లపాలెం కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహించటం, గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించడమేనాని హెచ్చరించారు. ఆర్ఆర్ చట్టం ప్రకారం పంట నష్టం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. బోనకల్, చింతకాని మండలాల కార్యదర్శిలు కిలారు సురేష్, రాచబంటి రాము, బోనకల్, చింతకాని సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, నన్నక కృష్ణమూర్తి, గడ్డం రమణ పాల్గొన్నారు

# కరాటే పోటీలో పతకాలు సాధించిన గుండాల విద్యార్థులు

**గుండాల ఆగస్టు 25 నవభూమి:** 24 ఆగస్టు 2025 రోజున బ్రూస్లీ జీట్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కోట్ల విజయభాస్కర ఇండోర్ స్టేడియంలో జరిగిన టోర్నమెంట్ లో భాగంగా రెడ్ స్థార్ కుంగ్ ఫూ ఇండియా అకాడమీ ధ్వారా శిక్షణ పొందిన గుండాల ప్రైమరీ స్కూల్ మరియు హైస్కూల్ విద్యార్థులు. మంకిడి చరణ్ తేజ్, గుగులోత్ గౌతమ్, సట్టు ఉదయ్ కిరణ్. మూడు విభాగల్లో మొదటి ప్లేసులను సాధించడం జరిగింది. వీరికి పథకాలు అందించడానికి ముఖ్యఅతిధిగా మండల విద్యాశాఖ అధికారిని పార్వతమ్మ మేడం, మరియు ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రమేష్ అందించడం జరిగింది విద్యాశాఖ అధికారిని మాట్లాడుతూ విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ నిమిత్యం కరాటే నేర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం, డిసిప్లైన్, శరీరక ధ్రుడత్వం పెంపోందించు కోవచ్చు అనిచెప్పడం జరిగింది. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన మాస్టర్ మంకిడి సుధాకర్ ఇంచార్జీ పెనక సమ్మయ్య, గ్రాండ్ మాస్టర్ వెంకట్ బాబు అలాగే గ్రామ పెద్దలు తవిడిశెట్టి రాంబాబు, తల్లితద్రుల ధనరాజు, లోనాథ్. హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా లయన్ కోనేరు నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు





**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** ప్రముఖ రియల్ ఎస్టేటవ్యాపారి, సామాజిక సేవకులు లయన్ కోనేరు నాగేశ్వర రావు పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఎన్ కె నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్ కోనేరు పూర్ణచందర్ రావు, లగడపాటి రమేష్ చంద్, దస్తగిరి, చంద్ర శేఖర్,, జయకుమార్, పల్లపోతు వాసు, పి. శ్రీధర్ రావు, కోయ్యడ నగేష్, సుజాత నగర్ మండలంకు చెందిన పలువురు మిత్రులు, కొత్తగూడెం కు చెందిన పలువురు ప్రముఖులు, మిత్రులు నాగేశ్వరరావు సతీమణి లయన్ కోనేరు విజయ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎన్ కె నగర్ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, కొందరు వర్కర్ లకు 15 మందికి కిరాణా కిట్, భోజనం ప్లేట్స్ అందజేశారు.జ్యోతి వృద్ధ అనాధశ్రమంలో అన్నదానం చేశారు

## ప్రజావాణిలో డీలర్ల వినతి పత్రం




**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 25 :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వ నిర్వహిస్తుందని ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మన్నె ఉషాశారద,ఎంపీడీవో బి సురేందర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపరిష్కారం కోసం వినతి పత్రా లను అందించారు. అదేవిధంగా మండల రేషన్ షాపుల డీలర్ల సంఘం ఆధ్వర్యంలో 28 రేషన్ షాపులడీలర్లు ప్రభుత్వం నుండి తమకు రావలసిన కమిషన్ ఐదు నెలల నుండి రావడంలేదని ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రడీలర్లసంఘం పిలుపు మేరకు తమసమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందించినట్లు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు యర్రగుంట రాజేశ్వరరావు, షేక్ జానీమియా,ధారా శ్రీను,జయరాజు, ఎం,నరసింహారావు, బి వెంకటరమణ తదితర డీలర్లు ఉన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి చాలామంది అధికారులు దుమ్మా కొడుతున్నారు. అటువంటి వారిపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కూకట్‌పల్లి కుమ్మరి బస్తీలో ఘనంగా వినాయక ఆగమన్, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 :** వినాయక చవితి వేడుకల ప్రారంభోత్సవం కూకట్పల్లి గ్రామంలోని కుమ్మరి బస్తీలో భక్తిశ్రద్ధలతో జరిగింది. గజానంద్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని ఆగమన్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# ఆటలు... మానవ జీవితానికి గెలుపు బాటలు

■ మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన సిఐ శ్రీ లక్ష్మి





**జూలూరుపాడు, ఆగస్ట్ 25 (నవభూమి ప్రతినిధి)–** క్రీడలు మానసిక ఆరోగ్య సంరక్షణకు మానసిక ఆనందానికి ఎంతగానో ఉపయోగ పడతాయని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి ఉద్ఘాటించారు. సోమవారం మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను ఎస్సై బాదావత్ రవి తో కలసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి, జట్టుగా కలిసి ఆడడం మనకు పట్టుదలను నేర్పిస్తాయని ఆటలలో గెలుపు ఓటములు భావి జీవితంలో సహనాన్ని అలవాటు చేస్తాయని క్రీడల వలన మంచి ఆరోగ్యంతో జీవించ వచ్చని స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. మండల విద్యా శాఖ అధికారి జుంకీలాల్ మాట్లాడుతూ మండలంలోని ఎనిమిది పాఠశాల నుంచి సుమారుగా 400 మంది విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారని పండగ వాతావరణంలో కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. క్రీడా పోటీలకు స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య కన్వీనర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అరుణ, యుగంధర్, సురేఖ, నాగమణి, సావిత్రి, కనకమ్మ, నాగేశ్వరరావు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు.

# పెద్దతండాలో సమస్యలు పరిష్కరించాలి

■ ఇందిరమ్మ కాలనీలో క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులోకి తీసుకురావాలి

■ సీపీఎం డిమాండ్



**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు 25:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు నందిగామ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దతండా గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నందిగామ కృష్ణ మాట్లాడుతూ...పెద్దతండా పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందని కానీ, అది ఏ ఉద్దేశంతో నిర్మించారో ఆ ఉద్దేశం నెరవేరటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. క్రీడా ప్రాంగణం అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందన్నారు. మున్సిపల్ కమిషనర్ క్రీడా ప్రాంగణంపై దృష్టి పెట్టి,క్రీడా ప్రాంగణంలో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, ఇతరత్రా సౌకర్యాలను సౌకర్యాలను మంజూరు చేయాలని కోరారు. పెద్దతండా పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీ, నాయుడుపేట, జలగం నగర్ కాలనీలో అనేక సమస్యలు తిష్టవేశాయని మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చొరవ చేసి కాలనీలో డ్రైనేజీలు, పారిశుద్ధ్యం సమస్యలను పరిష్కరించాలన్నారు. వర్షాకాలం సీజన్ కావున విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, కమిషనర్ దృష్టి పెట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ కాలనీలో గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను, పేదలు ఆర్థిక సమస్యలతో వేరే వారికి అమ్ముకోవడంతో సుమారు 15 సంవత్సరాల క్రితం ఇళ్ళు నిర్మించుకున్న వారికి నేటికీ పట్టాలు, ఇంటి నెంబర్లు రాక తీవ్ర అవస్థలు పడుతున్నారని సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రస్తుతం ఇళ్ళు నిర్మించుకున్న వారికి, ఇంటి నెంబర్లు,ఇంటి పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నెకంటి సంగయ్య, ఏటుకూరి ప్రసాదరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, బత్తుల గణపతి, మోరబోయిన పుల్లయ్య, కస్థల ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత దళితులకు రిజర్వేషన్ అమలు చేయండి

■ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగ హక్కులకై వినతి



**జూలురుపాడు, ఆగస్ట్ 25 (నవభూమి ప్రతినిధి)–** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంతంలో దళితులకు 15 శాతం యస్.సి. రిజర్వేషన్ అమలు చేయాలని మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు, దళిత,బహుజన సంఘాల జే ఏ సి జిల్లా కన్వీనర్ వేల్పుల నరసింహారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దళితులకు కల్పించిన 15 శాతం రిజర్వేషన్ భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో అమలు జరుగుతున్నది. కాని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఏజెన్సీ ప్రాంతంలో 2000 సం.లో విద్యా శాఖలో ఉపాధ్యాయ నియామకాల్లో ప్రవేశ పెట్టిన జీ ఓ నెంబర్ 3 ను అన్ని శాఖలలో గత రెండు దశాబ్దాలుగా అమలు చేసి ఏజెన్సీలోని దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయక పోవటం వలన తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ఉద్యోగాలలో గిరిజనులకు వంద శాతం రిజర్వేషన్ అమలు చేయడం వల్ల దళితులకు, గిరిజనేతరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను భంగం కలిగిందని జీ.ఓ.నెం:03 పై కోర్టులో కేసు నమోదు అయింది. 2020 ఏప్రిల్ లో ఏజెన్సీ ప్రాంతంలో అమలవుతున్న జీ ఓ నెంబర్ 3 రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీం కోర్టు కొట్టివేసిన విషయం విదితమేనని వివరించారు. కోర్టు తీర్పునుసరించి ఏజన్సీ ప్రాంతంలో స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్.పి.టి.సి.,ఎం.పి.టి.సి., ఎం.పి.పి.,వార్డు సభ్యుల ఎన్నికలలో దళితులకు 15 శాతం రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ ప్రకారం కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### పిండిప్రోలు రామ్మూర్తి



**ఖమ్మం, నవభూమి ఆగస్టు 25:** బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద సత్యాగ్రహ దీక్షలో జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య వివిధ పార్టీల నాయకులు ఎంపీ ఈటల రాజేందర్ మాజీ స్పీకర్ మధుసూదనాచారి, బీసీ కమిషన్ చైర్మన్ మాజీ వాకులాభరణం కృష్ణమోహన్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ ఆర్ అరుణ్ నీలం వెంకటేష్, అంజి అన్ని పార్టీ నాయకులు అన్ని జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర నాయకులు మరియు కుల సంఘాల నాయకులు అందరూ పాల్గొని మద్దతు తెలియజేశారు. రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదని అన్నారు కార్యక్రమంలో పాల్గొని పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు ఖమ్మం ఉమ్మడి జిల్లా మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుండా కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని తప్పకుండా రిజర్వేషన్లు ఇచ్చినాకనే ఎన్నికలకు వెళ్లాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుంచి జిల్లా కార్యదర్శి మొరం పాపారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కొరత నివారించాలని గార్లలో బిఆర్ఎస్ ధర్నా



**గార్ల, నవభూమి, ఆగస్టు 25:** యూరియా కొరత నివారించి రైతులు ఇబ్బందులు పడకుండా అందుబాటులోకి తేవాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోమవారం గార్ల సొసైటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోతు హరిప్రియ మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందించాలని, బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, యూరియా కొరత కారణంగా పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందించాలని, భవిష్యత్తులో కొరత రాకుండా ముందస్తు గానే నిల్వలు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, సొసైటీ సి ఈ ఓ వెంకటేశ్వర్లు లకు వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పానుగంటి రాధా కృష్ణ, ఎంపిటిసి ఫోరం మండల మాజీ అధ్యక్షుడు శీలం శెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హేమ దుర్గ అమ్మవారి 25వ వార్షిక ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్ దంపతులు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 :** ఆల్విన్ కాలనీ చౌరస్తా సమీపంలోని శ్రీ హేమ దుర్గ అమ్మవారి దేవస్థానం 25వ వార్షిక ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. అమ్మవారి ఆలయాన్ని పూలమాలలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, హెూమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

■ సింగరేణీయులకు డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు విజ్ఞప్తి





**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ గౌతమ్ పొట్రు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని, కనుక ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం మార్కెటింగ్ టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మొబైల్ చోరీ కేసులో రాచకొండ కానిస్టేబుల్ అరెస్టు




**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగస్టు 25 :** నిర్వహించేది పోలీస్ విధులు.. చేసేది దొంగతనాలు చివరికి కటకటాల పాలైన ఓ కానిస్టేబుల్ ఉదాంతం ఇది.. హైదరాబాద్ రాచకొండ కమిషనర్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న యరవండి రవీందర్ జల్సాలకు అలవాటు పడి సెల్ ఫోన్ లు చోరీలు చేయటం మొదలు పెట్టాడు. ఇతనికి తన బావమరిది మేకల నాగసాయి సహకరిస్తూ తోడుగా నిలిచాడు. ఇద్దరు కలిసి ప్రయాణికులు, ఆదామరచి ఉన్న వ్యక్తులను గమనించి వారి సెల్ఫోన్ అని తస్కరించడం మొదలుపెట్టారు. రవీందర్ గతంలో సికింద్రాబాద్ జిఆర్పి లో పనిచేసినప్పుడు మొదలుపెట్టాడు. అదే క్రమంలో అతని బావమరిది నాగసాయితో కలిసి సోమవారం ఉదయం విజయవాడ వైపు వెళ్తున్న సింహాద్రి ఎక్స్ ప్రెస్ రైల్వే ఎక్కాడు. అదే రైల్లో హైదరాబాద్ మణికొండకు చెందిన బండి ప్రియాంక అనే మహిళ ప్రయాణిస్తోంది. తన ఐఫోన్ మొబైల్ ను పక్కనపెట్టి ఆదమరచి ఉంది. గమనించిన రవీందర్ దాన్ని తస్కరించాడు. ఆమెకు వారి కదలికలపై అనుమానం వచ్చి డోర్నకల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై జె సురేష్ వారిరువురిని అదుపులోకి తీసుకొని ఖమ్మం ప్రభుత్వ రైల్వే సీఐ ఎన్ అంజలి ఎదుట హాజరుపరచగా వారిని ఆమె విచారించగా సెల్ ఫోన్ చోరీ చేసినట్లు అంగీకరించారు. కేసు నమోదు చేసి డోర్నకల్ ఎస్సై సమక్షంలో రిమాండ్ తరలించినట్లు అంజలి తెలిపారు. బాధ్యతాయుతమైన పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రజల భద్రతకు భరోసా కల్పించాల్సిన కానిస్టేబులే ఈ రకమైన ఘాతుకాలకు పాల్పడటంతో ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

■ జిఎంకి మెమొరాండం ఇచ్చిన ఎఐటియుసి

■ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు త్వరగా ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్



**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జిఎం షాలెం రాజు ని కలిసి పలు కార్మిక సమస్యలపై మెమొరాండం ఇచ్చారు. మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు సుమారు 42మందికి మెడికల్ ఎగ్జామినేషన్ పూర్తి అయి 5 నెలలు గడుస్తున్న వారి వారసులకు ఇంకా నియామక ప్రక్రియను పూర్తి చెయ్యలేదు అని అన్నారు. దాని వల్ల 42 కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. అదేవిధంగా వారు ఉద్యోగాల ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నారని వారికి వీలైనంత త్వరగా ఉద్యోగ నియామక పత్రాలను అందించాలని డిమాండ్ చేశారు. మరియు చిన్న చిన్న కారణాలతో నియామక ప్రక్రియ పూర్తికాని అభ్యర్థులకు కూడా వారి నెలల తరబడి కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉన్నందున వారికి కూడా వీలైనంత త్వరగా న్యాయం చేసి నియామక పత్రాలు అందించాలని కోరుతూ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు మెమొరాండం అందించారు. సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తాను అని జిఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య, సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, జిఎం కార్యాలయం పిట్ కార్యదర్శి సౌజన్య మరియు తాతిదారులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై ర్యాలీ, మండల తాసీల్దార్‌కి వినతిపత్రం





**అశ్వాపురం ఆగస్టు 25 నవభూమి:** అశ్వాపురం మండలం భారతీయ జనతా పార్టీ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఉమ్మ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గొందిగూడెం చౌరస్తా నుండి గౌతమి నగర్ కాలనీ తాసిల్దార్ కార్యాలయం వరకు బిజెపీ శ్రేణులు జండాలు పట్టుకొని తహశీల్దారు కార్యాలయం వరకు నిరశన ర్యాలీ చేశారు. రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహశీల్దారు మణిధర్ కి అశ్వాపురం మండలంలో పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉమ్మ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో మహిళలకు నెలకు 2500రు ఇవ్వాలి. వికలాంగులకు ఇస్తామన్న 6 వేలు పెన్షన్ వెంటనే ఇవ్వాలి. ఇందిరమ్మ ఇండ్లు అర్హులను గుర్తించి వెంటనే మంజూరు చేయాలి. కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం తక్షణమే నెరవేర్చాలి. అర్హులైన పేదలకి రేషన్ కార్డులు మంజూరు చేయాలి. నిరుపేద గిరిజనకుటుంబాలకి అటవీ హక్కులతో పాటు, పోడుభూముల పట్టాలు పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ సామా కృష్ణకుమారి, ప్రధాన కార్యదర్శి సురేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చీమల శ్రీలత తదితరులు పాల్గొనారు.

# టాటా మ్యాజిక్ అడ్డా వారికి బాలిక అత్యాచారంతో సంబంధం లేదు



**భద్రాచలం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ముందున్నటువంటి టాటా మ్యాజిక్ అడ్డా డ్రైవర్, ఓనర్స్ భద్రాద్రి మ్యాజిక్ యూనియన్ భద్రాచలం భద్రాచలం ఎస్పీ ని కలిసి మొన్న జరిగినటువంటి ట్రైబల్ మైనర్ బాలిక సామూహిక అత్యాచారానికి సంబంధించి వివిధ ఎలక్ట్రానిక్ మీడియాలో భద్రాచలం టాటా మ్యాజిక్ వారి వీడియోలు ఫోటోలు తీసి న్యూస్‌లో వేయడం జరిగిందని మా టాటా మ్యాజిక్ అడ్డాకి మాకు ఎటువంటి సంబంధం లేదని ఏఎస్‌పికి యూనియన్ వారు తెలియజేయడం జరిగింది అని అన్నారు. మా టాటా మ్యాజిక్ వీడియోలు ఫోటోలు న్యూస్ లో రావడం ద్వారా రోడ్డుమీద బ్రతికే మాకు చాలా నష్టం చేకూరినట్లు తెలిపారు దయచేసి మీడియా వారు ఎప్పుడైనా వాస్తవాలను ప్రచారం చేయాలని కోరినారు. ఎస్పీ ని కలిసిన వారిలో భద్రాద్రి టాటా మ్యాజిక్ యూనియన్ ప్రెసిడెంట్ సెక్రటరీ జగన్, కిరణ్ వైఎస్ ప్రెసిడెంట్ కరుణాకర్, ట్రెజరర్ అశోక్, జాయింట్ సెక్రెటరీ నడిపి, మ్యాజిక్ యూనియన్ సభ్యులు రవి, సుధాకర్, నాగేంద్ర, అనిల్, ఏక్ బాల్ శ్రీను, చంటి, వినోద్, రవి, జంపన్న, హరీ, రామకృష్ణ, శ్రీకాంత్, ప్రకాష్, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

■ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు






**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు 25:** సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కామంచికల్ గ్రామంలో రైతు సంఘం నాల్గవ రూరల్ మండల మహాసభ రైతు సంఘం నాయకులు తోట పెద్ద వెంకటరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పతాకాన్ని రైతు సంఘం సీనియర్ నాయకులు కొప్పుల రామయ్య ఎగరవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ....సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలను పాలేరులో కలిపి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని మహాప్రస్థానం పేరుతో జిల్లా అంతటా పాదయాత్ర చేశారని, తమ్మినేని పాదయాత్రతో వెలుగులోకి వచ్చిన దుమ్ముగూడెం ప్రాజెక్టు తర్వాత అనేక రూపాంతరాలు చెంది నేడు సీతారామ ప్రాజెక్టుగా నిర్మాణంలోకి వచ్చిందని, అటువంటి సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు నీరు అందించే సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ప్రభుత్వాలు విఫలమైయ్యాయని విమర్శించారు. యూరియా సమస్యను పరిష్కరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుంటి సాకులు చెబుతున్నాయని, రైతులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాలు మనుగడ సాధించినట్లు చరిత్ర లేదన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ...భూభారతి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రెండు లక్షల రుణమాఫీ జిల్లాలో వేల మంది రైతులకు అమలు కాలేదని, జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా సకాలంలో స్పందించి రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం 25 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా తోట పెద్ద వెంకటరెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో రైతు సంఘం నాయకులు వరగాని వెంకటయ్య, మందటి కృష్ణారెడ్డి, దొడ్డ వెంకటప్పయ్య, అద్దంకి తిరుమలయ్య, ధనియాకుల రామయ్య, చామకూరి రవీందర్,మద్ది వెంకటరెడ్డి, దగ్గుబాటి వైకుంఠం, ఊరడి సుదర్శన్ రెడ్డి, ఊరుబండి చంద్రయ్య, ప్రజాసంఘాల నాయకులు నంద్ర ప్రసాద్, పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు, ఏటుకూరు ప్రసాద్ రావు, భూక్య నాగేశ్వరరావు, చెరుకూరి రామకృష్ణ, అనంతనేని వీరయ్య, కోటి శ్రీనివాసరావు, పెండ్యాల నాగేశ్వరరావు, పాపిట్ల సత్యనారాయణ, కస్తాల ఆంటోనీ, గుంటి వెంకన్న, కార్తీక్, గోగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా వెంటనే సరఫరా చేయాలి

■ రైతులకు మేలు చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ మాత్రమే

■ రైతు వేదికల వద్ద ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు








**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 25 నవభూమి:** అశ్వారావుపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆదేశానుసారం అశ్వారావుపేట రైతు వేదిక వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆందోళన చేయడం జరిగింది, రైతులకు సరిపడ యూరియాను ప్రభుత్వం వెంటేనే సరఫరా చెయ్యాలి రాత్రంతా రైతులను యూరియా కోసం రైతులను ఇబ్బంది పెట్టడం కాంగ్రెస్ తెచ్చిన మార్పులో భాగమే!యూరియా కొరకు నిరసన తెలిపే రైతులను అసలు రైతులే కాదంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూర?పు వైఖరి మార్చుకోవాలి. గతప్రభుత్వంతో ఇన్ని కష్టాలు లేవు చూడలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అస్సలు రైతులకు కనీసం గౌరవం ఇచ్చింది లేదు ఇప్పటికి వరకు రేవంత్ సర్కార్ అసమర్ధత కారణంగా పనులన్నీ వదిలేసుకుని ఒకే ఒక్క యూరియా బస్తా కోసం క్యూ లైన్లలో గోసపడుతున్న వీరంతా రైతులే కారా?తెలంగాణలో ఏ మూల చూసినా యూరియా కొరతతో రైతులు అరిగోసలు పడుతున్నారు. యూరియా సరఫరా చేయడం చేతకాక రైతులపై నిందలు వేస్తారా? ఇదెక్కడి దిక్కుమాలిన రాజకీయం. రైతు దేశానికి వెన్నుముక అని మర్చిపోయి వ్యవహరిస్తుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కావునా ఈ రైతుల సమస్యలను అతీత్వరగా పరిష్కరించాలని వ్యవసాయ శాఖ రైతు వేదిక ఏవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి జుజ్జురి వెంకన్న బాబు, మాజీ ఎంపీపీ శ్రీరామమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ ఫణీంద్ర, సొసైటీ డైరెక్టర్ గుడవర్తి వెంకటేశ్వరరావు, మందపాటి మోహన్ రెడ్డి, సంకా ప్రసాద్, అశ్వరావుపేట పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ, పేరాయగూడెం పార్టీ అధ్యక్షుడు చిప్పనపల్లి బజారయ్య, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు నారం రాజశేఖర్, మాజీ సర్పంచ్ కలపాల దుర్గయ్య, మాజీ సర్పంచ్ సాదు జోస్నాబాయి, మాజీ సర్పంచ్ ప్రసాద్, జుజ్జువరపు శ్రీరామామూర్తి, ఒగ్గెల పూజ , రహిమూన్, మోటూరి మోహన్, గోవింద్, చందా కుమారస్వామి, మహేశ్వరరావు, పానుగంటి లక్ష్మణరావు, జోగారావు, కృష్ణ, శ్రీను, నార్లపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌లో వ్యక్తి మృతి



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు25:** మండల కేంద్రం ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో సోమ వారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినసంఘటన జరిగింది. ఖమ్మం రైల్వే ఎస్ హెచ్ ఓ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయం కంటే ముందు రైల్వే స్టేషన్ లోని ఒకటి రెండు ప్లాట్ఫారంల మధ్యలో ఉన్న వెయిటింగ్ హాల్ యందు గుర్తుతెలియని సుమారు 50 సంవత్సరాలు పైబడిన మగ వ్యక్తి అనారోగ్య కారణం వలనసహజమరణం చెందినట్లు తెలిపారు. ఇట్టి కేసును ఖమ్మం ఎస్ హెచ్ఓ శ్రీనివాస రావు కేసు రిజిస్టర్ చేయగా, మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేశారు. ఇట్టి మృతదేహంను ఆర్కే ఫౌండేషన్ ద్వారా మధిర ప్రభుత్వ ఆస్పటల్ మార్చురీ రూమ్ కు తరలించి కుటుంబ సభ్యులకు అందించేందుకు భద్రపరిచారు. మృతి చెందిన వ్యక్తిఆచూకీ తెలిసినవారు ఈ కింద నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. 9848114202,9963641484.

# ఆర్టీసీ సమ్మె కేసు కొట్టివేత

## సీనియర్ అడ్వకేట్ కొడాలి శ్రీనివాస్



**భద్రాచలం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** ఆర్టీసీ సంస్థ సంరక్షణ కోసం జరిగిన సమ్మె సందర్భంగా ఆర్టీసీ అవుట్ గేటు వద్ద పోలీసు విధులకు ఆటంకం పరిచారని, 144 సెక్షన్ ను ఉల్లంగించి ప్రదర్శన చేశారని, ఐపిఎస్ సెక్షన్ 188, 143, 149, 341, 353 సెక్షన్ల క్రింద భద్రాచలం పట్టణ పోలీసు వారు 2019 సెప్టెంబర్ 4వ తేదీన సిపిఎం, సిపిఐ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఆర్టీసీ కార్మికులు గడ్డం స్వామి, కే ప్రతాప్, ఎస్ కే అజీమ్, కవిత లపై కేసు నమోదు చేశారు. అనంతరం కోర్టులో పోలీసు వారు చార్జి సీట్ వేసిన తర్వాత కోర్టులో విచారణ ప్రారంభమై ప్రాసిక్యూషన్ వారు కేసును నిరూపించని కారణంగా కేసు కొట్టివేస్తూ సోమవారం 25 భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి భవాని తీర్పు నివ్వడం జరిగింది. ఈ కేసులో సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాస్ మరియు కె రాంబాబు ముద్దాయిల తరఫున వాదించడం జరిగింది. సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# 39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి - అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగస్టు 25:** పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ 22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు, ముగ్గురు ఇతర విభాగలకు కేటాయించి బదిలీ చేశారు





# మంత్రి పొంగులేటి పేరు చెప్పి బెదిరింపులు

## ■ గ్రీవెన్స్‌లో, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు







**కొత్తగూడెం కలెక్టరేట్ ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** రెవిన్యూ మంత్రి పేరు చెప్పి దౌర్జన్యం...... పామ్ ఆయిల్ గెలలు నరుకుతా..అడ్డు వస్తే నిన్ను నరుకుతా! కులం పేరుతో దూషణ...బూతులు తిడుతున్న గట్ల శశి ధర్ రెడ్డీ. అక్రమంగా పొలంలో ఫ్లెక్స్ ఏర్పాటు చేసిన బద్ది నాగమణి. న్యాయం చేయండి అంటున్న భాధిత రైతు అజ్మీరా బాలు. గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు ఫిర్యాదు. మండల తాహసీల్దార్, పోలీస్ స్టేషన్లో ఆధారాలతో ఫిర్యాదు చేసిన భాదిత రైతు ఆజ్మీరా బాలు.. పాల్వంచ మండలం పాండురంగాపురం రెవిన్యూ పరిధిలో 2021 సంవత్సరములో సూరసాని కరుణాకర్ రెడ్డీ అనే అతని దగ్గర నుండీ సేల్ డిడ్ ఫార్మ్ కె మరియు యల్ ద్వారా ఏజెన్సీ ఏరియాలో నేను అనగా అజ్మీరా బాలు (తండ్రి రాంజీ) క్రయం ద్వారా కొన్నాను. సదరు భూమిలో నేను పామాయిల్ సాగు చేస్తున్నాను. అ భూమి ఏజెన్సీ ఏరియాలో సూరసాని కారుణకర్ రెడ్డి తండ్రి నర్సిరెడ్డి పేరుతో పట్టాదార్ పాసుబుక్ నెంబర్ :టీ 27190060451, సర్వే నెంబర్ :126/152/ఊ/1గా టైటిల్ ఉందనీ, నేను ఫార్మ్ కె మరియు యల్ సేల్ డిడ్ ద్వారా కొనగా నాకు తెలంగాణ పట్టాదార్ పాసుబుక్ నెంబర్ :టీ 27190060465 వచ్చింది, అందులో నాన్ ట్రైబ్ అయినా ప్రభాత్ నగర్ కు చెందిన గట్ల శశిధర్ రెడ్డి అ పొలం నుండి నన్ను పంపాలని విశ్వాప్రయత్న%శీ% చేస్తున్నారు. అందులో భాగంగా యస్కె హుస్సేన్బి తో భద్రాచలం మొబైల్ కోర్ట్%×%ఏ 223/2025 %×చీ ూ చీశీ%:196/2023, జిల్లా కలెక్టర్ ఏజెంట్ కోర్ట్(%×ూ చీూ:185/2022.×చీ ూ అశీ:219/2022.ఙ్వ%:29/11/2022) లో దావా వేయగా నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. అయినా ఆగని తాను ఇప్పుడు ఏకంగా ఫ్లెక్స్ బద్ది నాగమణి, శ్రీశైలం పేరుతో ఈ భూమి సర్వే నెంబర్ :126/152 కోర్ట్ లో ఉందనీ, అతిక్రమణ చేసిన వారు శిక్షర్హులు అనీ నా స్వాధీనంలో ఉన్నా పట్టా భూమిలోది 7/8/2025న ఫ్లెక్స్ పెట్టించారు. దాంతో నేను జిల్లా కలెక్టర్ కు 11/8/2025న గ్రీవెన్స్ లో పిర్యాదు చేశాను. అ ఫిర్యాదు కు విచారణ కు నన్ను, బద్ది నాగమణి అనే ఆవిడను పిలవగా ది:22/8/2025 న పాల్వంచ తహసీల్దార్ గారి దగ్గర ఆధారాలు చూపిస్తూ, సార్ బద్ది నాగమణి అనే ఆవిడా గతం లో కరుణాకర్ రెడ్డీ, ప్రభుత్వంపైకేసు వేయగా ఆర్ సి నెంబర్ :బి 1/805/2020(9/2/2021)ద్వారా రెవిన్యూ రికార్డ్ టెంపరింగ్ అయినట్లు బద్ది నాగమణి, పట్టాధార్, అనుభవధార్ అయినా కరుణాకర్ రెడ్డీ ఉన్నట్లు నివేదిక ఇచ్చారు, అయినా ఇప్పుడు గట్ల శశిధర్ రెడ్డీ ప్రోత్భలంతో నా పొలం లో ఫ్లెక్సీ ఏర్పాటు చేసినారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం ముందు నీ పామ్ ఆయిల్ గెలలు నరుకుతా, అడ్డు వస్తే నిన్ను నరుకుతా, లంబాడి లంజోడక అనీ దూర్భాషలాడీ దౌర్జన్యం చేసిన సదరు గట్ల శశిధర్ రెడ్డి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరు చెప్పి నన్ను బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అయ్యా నేను ఒక గిరిజనుండి నేను షెడ్యూల్ ఏరియా పేసా చట్టం అమలు ఉన్నా ఏరియాలో కొన్న భూమికి రక్షణ లేకుండా పోతుంది, కావున రెవిన్యూ మంత్రి పేరు చెప్పి నన్ను బెదిరింపులకు పాల్పడుతున్న సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, నాకు న్యాయం చేయవలసిందిగా వేడుకుంటున్నాను. ఇదే విషయం పై నేను ఈ రోజు25/8/2025 జిల్లా కలెక్టర్, పాల్వంచ మండల తాహసీల్దార్ లకు గ్రీవెన్స్ లో అలాగే 23/8/205 న పాల్వంచ రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్లో బద్ది నాగమణి, శ్రీశైలం, గట్ల శశిధర్ రెడ్డీ పై ఫిర్యాదు చేసి ఉన్నాను ఈ కార్యక్రమంలో యల్ యచ్ పియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, సేవాలాల్ సేన నాయకులు గుగులోత్ భద్రు నాయక్, గుగులోత్ మోహన్ యల్ యచ్ పియస్ వర్కింగ్ ప్రెసిడెంట్, అశోక్, వీరేందర్ తదితరులు పాల్గొన్నట్లు అజ్మీరా బాలు సన్నాఫ్ రాంజీ, ఇల్లందులపాడు తండా పాల్వంచ రెవిన్యూ పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన భాధిత రైతు పేర్కొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత






**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 25 నవభూమి:** పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమీషనర్ నాగరాజు అన్నారు. అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం ఎకోక్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అధ్యక్షతన జరిగిన పర్యావరణ అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. పంచభూతాలను కాపాడుకోవాలని మొక్కలు విరివిగా నాటి సంరక్షాంచాలని గణేష్ నవరాత్రుల సందర్భంగా ధ్వని కాలుష్యం కాకుండా చూడాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ పర్యవరణాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తులో స్వచ్ఛమైన ప్రాణవాయువు లభించడం కష్టమవుతుందని విద్యార్థులందరూ రాబోయే కాలానికి తగిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులతో తయారుచేసిన వినాయక విగ్రహాలను కాకుడా పర్యావరణ రక్షిత విగ్రహాలను పూజకు వినియోగించాలని పి.ఒపి విసోఫటనం వలన అనేక జీవరాశులు నాశనమవుతున్నాయని అన్నారు. ప్రతివిద్యార్థి అమ్మపేరుపై ఒక మొక్కను నాటాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల తయారీ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. మొదటి బహుమతిని 9వ తరగతి విద్యార్థి వి చరణ్ తేజ, రెండవ బహుమతిని 8వ తరగతి చదువుతున్న బి లాస్య, 3వ బహుమతిని 9వ తరగతి చదువుతున్న సి.హెచ్. చరణ్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మావోయిస్టు జంట అరెస్టు : వెల్లడించిన ఎస్పీ రోహిత్ రాజు




**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచరిస్తున్న ఇద్దరు మావోయిస్టులను సోమవారం వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, కొత్తగూడెం స్పెషల్ పార్టీ పోలీసులు, మహారాష్ట్ర పోలీసులు సంయుక్తంగా మావోయిస్టు జంటను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్లో పరిధిలోని తుమ్మినారు గ్రామానికి చెందిన ఓయం భూదు అలియాస్ లోకేష్ అలియాస్ మదన్ ఏరియా కమిటీ సభ్యుడుగా గడ్చిరోలి జిల్లా మహారాష్ట్రలో పనిచేస్తున్నాడు. 2009లో మహేష్ పార్టీలో చేరి 2014 వరకు ఏరియా కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొందాడు. ఇతను పలు హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నాడు. అరెస్టయినా మరో మహిళా మావోయిస్టు పొడియం రామే అలియాస్ శిల్ప ఉన్నారు. ఈమె భూదు భార్య అని ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. బీజాపూర్ జిల్లా బైరామ్ గడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొడిచేరు గ్రామానికి చెందిన మహిళ నక్సలైట్. ఈమె కూడా దక్షిణ గచ్చిబౌలి డివిజన్లో పనిచేస్తుంది 2018లో మావోయిస్టు పార్టీలో చేరింది. పలు హింసాత్మక సంఘటనలో పాల్గొన్నది. గత కొంత కాలంగా తెలంగాణ ఛత్తీస్గడ్ మహారాజ్ మహారాష్ట్ర పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేస్తుండడంతో మావోయిస్టులు తమ స్థావరాలను తప్పించుకునేందుకు చిన్నచిన్న గ్రూపులుగా ఏర్పడి వివిధ ప్రదేశాలకు పారిపోతున్నారు. ఇందులో భాగంగానే కొత్తగూడెం పోలీసులు ఇద్దరినీ అరెస్ట్ చేశారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు తెలంగాణ పోలీసుల సరెండర్ పాలసీని వినియోగించుకొని లొంగిపోయి కుటుంబ సభ్యులతో శాంతియుత జీవనం గడపాలని ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలు ఎవరు మావోయిస్టులకు సహకరించవద్దని, మద్దతు అందించకూడదని ఆయన కోరారు. ఇలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు

## టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి బాండ్ల పంపిణీ




**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు25:** అందరి కోసం ఒకరు ఒకరి కోసం అందరం అనే నినాదంతో ఏర్పడిన టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధిలో ఉపాధ్యాయు లందరూ చేరాలని టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు కంచెర్ల శ్రీనివాస రావు,ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ నీలం సైదా రావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు .ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ బాండ్లను టీఎస్ యుటిఎఫ్ కుటుంబం సంక్షేమ నిధిలో జాయిన్ వారికి సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు గురుకుల, కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రమాద వశాత్తు మరణించిన సందర్భంలో ఆసరా గా ఉండాల్సిన ప్రభుత్వం వారి కుటుంబా లకు ఎటు వంటి ఆర్థిక భరోసా ఇవ్వ నందున అటువంటి ఉపాధ్యాయుల కోసం గత ఎమ్మెల్సీ దాసూరి రామిరెడ్డి జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కుటుంబ సంక్షేమ నిధి కార్యక్రమంలో సభ్యులై ఇప్పటివరకు మరణించిన 45 ఉపాధ్యాయ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి ఆరు లక్షల చొప్పున రెండు కోట్ల 70 లక్షల రూపాయలు టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయుల నుండి విరాళాలు వసూలు చేసి సామాజిక స్పృహ కలిగిన సంఘంగా వారికి అందించినట్లు తెలిపారు.భరోసా నిచ్చే కుటుంబ సంక్షేమ నిధి కార్యక్రమంలో అందరూ సభ్యులు కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రేమిడిచర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు జీవన్, బాబు,కాజా మొహిద్దీన్,రాంబాబు,వజీర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూరీమేని జనార్ధన్ అకాల మరణం
# సిపిఐ పార్టీకి తీరని లోటు

- జనార్ధన్ పార్థివ దేహానికి ఎర్ర జెండా కప్పి పూలమాలలతో నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష





**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 19వ డివిజన్లోని వనందాస్ గడ్డ శాఖ వన్ కార్యదర్శి సూరీమేని జనార్ధన్ అకాల మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. బ్రెయిన్ డెడ్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వనందాస్ గడ్డ శాఖా కార్యదర్శి, ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు సూరీమేని జనార్ధన్ మరణ వార్త తెలుసుకున్న సాబీర్ పాష ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళు లు అర్పించారు. ఉన్నందాస్ గడ్డ ప్రాంతం అలాగే సిపిఐ పార్టీకి ఆయన మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఆకర్షిత రాజకీయాల్లో తాను నమ్మిన పార్టీ సిద్ధాంతం కోసం, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఈ ప్రాంత సిపిఐ నిర్మాణం కోసం ఆయన తుది శ్వాస వరకు సిపిఐ పార్టీ లో ఉండి మరణించారని అన్నారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం 30 ఆటోలతో ర్యాలీగా వెళ్లి అంతిమ సంస్కారాన్ని నిర్వహించారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, బుక్య శ్రీనివాస్ మునిగడప పద్మ, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మరి గోపి, నాయకులు తుముల శ్రీనివాస్, మండల రాజు, గుత్తుల శ్రీనివాస్, కమల్ సీనియర్ నాయకులు గంటాడు కోటేశ్వరరావు, బయన్న ఈశ్వరయ్య, అజ్మత్ పాషా, ఉన్నందాస్ గడ్డ శాఖ టు కార్యదర్శి ఎస్కే జలీల్, నాయకులు తోగరు నరేంద్ర కుమార్, బానోతు చందర్, గుగులోతు శంకర్ ఏవైఎఫ్ జిల్లా నాయకులు ఖయ్యూం బానోత్ శ్రీనివాస్, దాట్ల శ్రావణ్ మహిళా నాయకురాలు మునిగడప పద్మ, కరిష్మా రత్నకుమారి, మహబూబి, షాహిన్, విజయలక్ష్మి, భాగ్య, మార్తమ్మ, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతులకు యూరియా అందించాలి

- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ
- రైతుల పక్షాన నిరసన తెలిపిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు
- వ్యవసాయ విస్తరణ అధికారికి వినతి పత్రం





**అశ్వాపురం ఆగస్టు 25 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం నందు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఎరువుల కొరతపై రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ గళం విప్పింది.ఈ సందర్భంగా అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న కనీసం రైతులకు యూరియా కూడా సకాలంలో సరఫరా చేయలేని పరిస్థితులలో ఉన్నదని అన్నారు. ప్రస్తుతం మండలం రైతులకు విత్తనాలు వేసిన పంటలకు ఎరువులు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పంటలు ఎండిపోవడమే కాకుండా రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారు.రైతు సమస్యలను పట్టించుకోవడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నడు కొరత అనేది రైతులకు తెలియదు.కానీ మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతున్నదని ముందు చూపు లేక యూరియా సరఫరా సక్రమంగా జరగకపోవడం వల్ల రైతులు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందని, యూరియా కొరత వలన పంటల పెరుగుదల ఆగిపోవడంతో పాటు దిగుబడులు తగ్గిపోతున్నాయని, ఈ పరిస్థితుల్లో రైతు భవిష్యత్తు కష్టాల్లో పడిపోయిందని రైతులు అప్పులో కురిగిపోతున్నారు. ఇకపోతే మార్కెట్లో లభ్యమయ్యే యూరియాను బ్లాక్ మార్కెట్ గుంపులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ఈ అంశంపై పట్టించుకోకపోవడం వల్ల రైతుల మరింత ఇబ్బందులు పడుతున్నారు.రైతు సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని వారన్నారు. అదేవిధంగా మండల కేంద్రాలకు తక్షణమే సమృద్ధిగా యూరియా స్టాక్ సరఫరా చేయాలి.రైతులకు ఒక్కొక్కరికి మూడు లేదా నాలుగు బస్తాలు అని కాకుండా వారి అవసరానికి ఎంత యూరియా అవసరమో ఆ మొత్తాన్ని అందజేయాలి యూరియా పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా ఎటువంటి అవినీతి లేకుండా చేయడానికి ప్రత్యేక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు వేయాలి. యూరియా బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకొని రైతులకు నిజమైన ధరకు ఎరువులు అందజేసేలా చూడాలి.యూరియ కొరత కారణంగా ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులకు ప్రత్యేక పరిహారం అందించాలి. భవిష్యత్తులో ఇలాంటి కొలతలు రాకుండా ముందుగానే ప్రణాళికతో యూరియా నిల్వలు ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి. రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన ఎరువులు ఎక్కడ ఎలా అందుబాటులో ఉంటాయో స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. రైతు సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన మండలంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిరసనలు తప్పవని వారు స్పష్టం చేస్తున్నామని రైతుల తరఫున ఇస్తున్న వినతి పత్రాన్ని మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకోవాలని గౌరవపూర్వకంగా కోరుతున్నామని మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ, కందుల కృష్ణార్జునరావు, సూదిరెడ్డి గోపిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, నేలపట్ల సత్యనారాయణరెడ్డి, మొగిళ్ల వీరారెడ్డి, నక్కనబోయినా పాపారావు, చిలక వెంకటరమయ్య, చుంచు రామూర్తి, భూక్యా చందు లాల్, టేకుల సురేష్ రెడ్డి, మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, యువజన నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయానికి సరిపడ యూరియా సరఫరా చేయాలి

### మండల బిఆర్ఎస్ కమిటీ డిమాండ్



**చంద్రుగొండ ఆగస్టు 25 నవభూమి:** రైతుల వ్యవసాయానికి సరిఫడా యూరియాను తక్షణమే సరఫరా చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చంద్రుగొండ రైతు వేదికలో యూరియా సరఫరా రైతుల ఇబ్బందులను నిరశిస్తూ మండల బిఆర్ఎస్ కమిటి ఆద్వర్యంలో రైతులతో కలిసి మండల వ్యవసాయశాఖ అధికారి వినయ్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు ఎన్ని ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నారు, ఎంత యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులు అవసరం ఉంటుందో ప్రభుత్వానికి, పాలకులకి తెలయదా ? అంటూ ప్రశ్నించారు. రైతులు నిత్యం రోడ్లపై, ప్రభుత్వ కార్యాలయాలు, సోసైటీల వద్ద ఎరువులు (యూరియా) కోసం బారులు తీరుతున్న ప్రభుత్వం కనికరించటం లేదన్నారు. రైతులు రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, సూర వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్రావు, భూపతి రమేష్, చీదెళ్ల పవన్ కుమార్, శ్రావణ్ కుమార్, సయ్యద్ యాకుబ్ కేళోతు శ్రీను, మల్లెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల గూట్లో తాచు పాము

### చాకచక్యంగా పట్టుకున్న సంతోష్

### ఇరుకు ప్రదేశాలే పాములకు నిలయాలు





**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కార్పొరేషన్ లోని న్యూ గొల్లగూడెంలో ఓ ఇంట్లో సోమవారం సాయంత్రం కోళ్ల గూట్లోకి తాచుపాము చేరి కలకలం సృష్టించింది. కోళ్ళు అరుస్తుండటంతో వేయడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఓ పాము కోళ్ల గూట్లోకి దూరడం చూసి భయంతో వెంటనే ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ కు సమాచారం ఇచ్చారు. వెంటనే వారిని అప్రమత్తం చేసిన సంతోష్ అక్కడకు చేరుకుని చాకచక్యంగా గూట్లో దూరిన ఐదు అడుగుల తాచు పామును పట్టి బంధించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఇరుకు ప్రదేశాలు, రాళ్ల కుప్పలు, నిరుపయోగ సామానులే సర్పాలకు ఆవాసాలు కాబట్టి ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం మంచిది అలాగే ఏజెన్సీ ప్రాంతం కాబట్టి సర్పాల పట్ల అవగాహన కలిగి ఉండడం అవసరమని వివరించారు.

# చేతితో చిత్రీకరించిన పెయింటింగ్‌లను పరిశీలించిన ఐటిడిఏ పిఓ బి. రాహుల్





**భద్రాచలం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ ఆశ్రమ మరియు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటూ వారికి ఇష్టమైన కళలు మరియు చిత్రలేఖనంలపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు తన చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ గురుకులం డిగ్రీ కళాశాలలో బిఎ చదువుతున్న ఇర్పాస్వాతి వివిధ కళలకు సంబంధించిన చేతితో చిత్రీకరించిన పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించారు. ఇర్పా స్వాతి చదువుకుంటూ కళల పట్ల దృష్టి సారించి పెయింటింగ్ చిత్రాలు పట్ల ఆసక్తి చూపించి ఆమె గీసిన చిత్రాలు చాలా అందంగా ఉన్నాయని అందుకు ఆ పాపను అభినందిస్తూ గిరిజన మ్యూజియంలో పాత తరం ట్రైబల్ కు సంబంధించిన అందమైన వాల్ పెయింటింగ్ వేయాలని పాపకు సూచించారు. అలాగే అనంతపురంలోని సైన్స్ కాలేజ్ లో గుండాల మండలం సాయన్నపల్లి గ్రామానికి చెందిన ఇర్పా సాయి ప్రసన్న మాలి కూలర్ బయాలజీ సబ్జెక్టు పీజీ చదువుతున్న బాలికకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం ఈర్ప స్వాతి చిత్రీకరించిన పెయింటింగ్ చిత్రాన్ని పిఒకు అందించారు. అనంతరం పీజీలో సీటు సంపాదించిన సాయి ప్రసన్నకు పిఓ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ రజని, ఇంటర్నల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆసురేన్స్ కోఆర్డినేటర్ ఐశ్వర్య మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నరు.

# త్వరితగతిన సమస్యలు పరిష్కరించండి

### ■ అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను సోమవారం ప్రజావాణిలో ఆదేశించారు.

**గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు** అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామానికి చెందిన గుమ్మడి సాగర్ ఇంటర్ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని కుటుంబ పోషణ భారంగా ఉన్నదని తనకు ఏదైనా ఒక కార్యాలయంలో అటెండర్ జాబు గాని వాచ్ మెన్ జాబు గాని ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన తలారి ముత్తయ్య ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత కరెంటు కొరకు గృహ జ్యోతి పథకంకి దరఖాస్తు చేసుకోని ఉన్నానని కానీ నా ఇంటికి కరెంట్ బిల్లు వస్తున్నాదని తనకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం చంద్రుగొండ ఎంపీడీవో కి ఎండార్స్ చేశారు..

ఇల్లందు మండలం ఇందిరానగర్ కు చెందిన మహమ్మద్ సాదిక్ గౌస్ నా భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయాడని తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తాను తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి రేషన్ కార్డు బెనిఫిట్స్ సరిపోవడం లేదని తన తెల్ల రేషన్ కార్డును అన్నపూర్ణ కార్డుగా మార్చగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు.

జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో గతంలో నిర్మించినటువంటి పశువుల భవనం శిథిలావస్థలో ఉన్నదని చుట్టుపక్కల గోడలు కూడా పగిలిపోయి ఉన్నాయని పశువుల వైద్యం కొరకు ఇబ్బందిగా ఉన్నదని వారి గ్రామానికి కొత్త పశువుల భవనము మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా పశుసంవర్ధక అధికారికి ఎండార్స్ చేశారు..

చుంచుపల్లి తండాకు చెందిన బానోతు రమేష్ నాయక్ తమ పిల్లలు లక్ష్మీదేవి పల్లి మండలం త్రివేణి పాఠశాల ఏడు,ఆరో తరగతి చదివి ప్రస్తుతం వేరే పాఠశాలలో చదువుతున్నారని తమ పిల్లలకు టీసీ ఇవ్వాలని పాఠశాలలో దరఖాస్తు చేసుకోగా నేటి వరకు టిసి ఇవ్వడం లేదని కావున మా పిల్లలకు టిసి ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి కి ఎండార్స్ చేశారు..

బూర్గంపాడు మండలం చింతకుంట గ్రామంలో 37 కుటుంబాలతో జీవనం సాగిస్తున్నామని ప్రధాన రహదారి నుంచి మా గ్రామానికి వెళ్లడానికి రోడ్డు వసతి లేక ఇబ్బందులకు గురవుతున్నామని అంతేకాకుండా వారి

గ్రామంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉండదని చిన్నపిల్లలు చదువుకోడానికి అంగన్వాడి మరియు పాఠశాల లేవని కరెంటు కూడా లేక ఇబ్బందులకు గురవుతున్నామని కావున వారి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం డి సెక్షన్ కి ఎండార్స్ చేశారు.

# లింగగూడెం పాఠశాలకు మరమ్మతులు చేయండి

**గుండాల ఆగస్టు 25 నవభూమి:** ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని లింగగూడెం మండల పరిషత్ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు మాట్లాడుతూ పాఠశాల దుస్థితి శిథిలావస్థకు చేరి ఉన్నదని ఈ యొక్క పాఠశాల ను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అలాగే మండలంలోని వివిధ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో ఏర్పాటు చేసినటువంటి గుత్తేదారులు అసంపూర్తిగా పనులు చేశారని వాటినన్నిటిని కూడా సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలని అయిన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షులు పెండెకట్ల మహేందర్, ఉపాధ్యక్షులు ఈసం లెనిన్, కోశాధికారి అరేం సందీప్ దొర, మండల కార్యదర్శి ఈసం శివాజీ, సలహాదారులు పెండేకట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 25 :** పారి శుద్ధ్యలోపంతో వర్షాకాలంలో గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్యపనులు చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభా కరరావు డిమాండ్ చేశారు. మండలపరిధి లోని వెంకటాపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి, పొడి చెత్తనుతరలించే ట్రాక్టర్ ప్రతిరోజు చెత్తను తరలించకుండా వారానికి ఒకసారి మాత్రమే తరలిస్తున్నా రని,గ్రామంలో చెత్త పేరుకుపోయి దోమలు విజృంభిస్తున్నాయని ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని విమర్శించారు. కాలువలలో నీరు నిలవ ఉండకుండా పేరుకుపోయిన మురికిని తొలగించాలని అన్నారు. గ్రామంలో బ్లీచింగ్ చేయాలని, దోమల మందులు పిచికారి చేయాలని, ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ప్రత్యేక అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గవ్రాజు రాములు,కూడెల్లి నాగేశ్వరరావు, తాళ్లూరి వెంకట నారాయణ ,ఆకుల పుల్లారావు, కాలేశ్వరరావు, పాల్గొన్నారు

# అంగన్వాడీలోనే పీఎంశ్రీ పథకాన్ని కొనసాగించాలి

## ఫేస్ క్యాప్చర్‌ను రద్దు చేయాలని సీఐటీయూ ధర్నా

**గుండాల ఆగస్టు 25 నవభూమి:** స్థానిక గుండాల మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు పీఎంశ్రీ పథకాన్ని అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగించాలని, గుండాల మండలంలోని గ్రామాలలో ఫోన్ సిగ్నల్ సరిగా లేక పోవడం వలన సిగ్నల్ ఉన్న గుట్టల పైకి నానా అవస్థలుపడి వెళ్ళ వలసి వస్తుందని లబ్ధిదారులు తీవ్రంగా వ్యతిరేకోస్తున్నారని అంగన్వాడీ వ్యవస్థపై ప్రజలలో నమ్మకం సక్కగిల్లుతుందని, ఈ ఫేస్ క్యాప్చర్ పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీటు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, అంగన్వాడీ జిల్లా నాయకురాలు పాయం సారమ్మ గుండాల మండల నాయకులు, జవ్వాజి పద్మ, దనమ్మ, శారద, కౌసల్య, సరోజ, విజయ, సులోచన, రమాదేవి, సాంబలక్ష్మి, పూలమ్మ, వెంకటమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు





# గణేష్ నవరాత్రులు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలి

- శాఖల వారీగా అధికారులతో సమీక్ష
- సబ్ కలెక్టర్ మ్రీనాలి శ్రేష్ట





**భద్రాచలం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత అధికారులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించి వినాయక చవితి పండుగ జరుపుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రీనాలి శ్రేష్ట అన్నారు. సోమవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వినాయక భక్త మండలి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహణ తీరుపై ఆయన శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనల మేరకు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అధికారులకు ఆదేశించారు. అన్ని గణేష్ మండపాల నిర్వాహకులు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అధికారులకు అందించాలని అన్నారు. మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలు సలహాలు అందించాలని, గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, భక్తమండలి సభ్యులు మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలపై విద్యుత్ అధికారులు మండపాల్లో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని, మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అధికారులందరూ గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికలు రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని, వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని పోలీస్ శాఖ వారికి సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని, అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అధికారులకు సహకరించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని, వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని, పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. భద్రాచలంలోని స్వచ్ఛంద సంస్థలు ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నారని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఈవో ఎస్ ఎస్ ఆర్ డి అజయ్ కుమార్, ఎడి ఫిషరీస్ ఇంతియాజ్ ఖాన్, డిఈఆర్ అండ్ బి హరిలాల్, ఎం వి ఐ పుల్లయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నారాయణ వివిధ మండలాల తాసిల్దార్ లో ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు

# యూరియా కోసం రైతు గోస: బిఆర్ఎస్ రైతు భరోసా

**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు 25 నవభూమి:** బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు ఆదేశాలతో మండల మాజీ ప్రజాప్రతినిధులు ఆందోళన చేశారు. రైతులకు సరిపడ యూరియాను ప్రభుత్వం వెంటేనే సరఫరా చెయ్యాలి. రాత్రంతా రైతులను యూరియా కోసం నిల్చోబెట్టడం కాంగ్రెస్ తెచ్చిన మార్పులో భాగమే. యూరియా కొరకు నిరసన తెలిపే రైతులను అసలు రైతులే కాదంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూర?పు వైఖరి మార్చుకోవాలి. గత ప్రభుత్వంతో ఇన్ని కష్టాలు లేవు చూడలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అస్సలు రైతులకు కనీసం గౌరవం ఇచ్చింది లేదు. ఇప్పటికి వరకూ రేవంత్ సర్కార్ అసమర్థత కారణంగా పనులన్నీ వదిలేసుకుని ఒకే ఒక్క యూరియా బస్తా కోసం క్యూ లైన్లలో గోసపడుతున్న వీరంతా రైతులే కారా? తెలంగాణలో ఏ మూల చూసినా యూరియా కొరతతో రైతులు అరిగోసలు పడుతున్నారు. యూరియా సరఫరా చేయడం చేతకాక రైతులపై నిందలు వేస్తారా?

ఇదెక్కడి దిక్కుమాలిన రాజకీయం.

రైతు దేశానికి వెన్నుముక అని మర్చిపోయి వెవహరిస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. కావునా ఈ రైతుల సమస్యలను అతీత్వరగా పరిష్కరించాలని వ్యవసాయ శాఖ అధికారికి రైతు వేదిక వద్ద ఏఈఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సున్నం లలిత, నాయకులు భారత రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూర్ వెంకటేశ్వరావు, పుచ్చకాయలు నర్సారెడ్డి, వీరబోయిన అప్పారావు, చల్లా రాంబాబు, ముద్రగడ్డ శ్రీను, ప్రసాద్, మిరియాల క్రిష్ణ, హుసేన్, చంటి, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# చందానగర్‌లో ఘనంగా శ్రీ దుర్గామాత ఉత్సవాలు

- సర్వీ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు
- పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 25:** చందానగర్ డివిజన్ పరిధిలోని కేఎస్ఆర్ ఎంక్లేవ్ కాలనీలో సర్వీ సమాజ్ ట్రస్ట్ శేరిలింగంపల్లి శాఖ ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమాలు ఘనంగా కొనగుతున్నాయి. సోమవారం ఈ పూజా కార్యక్రమాల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డిలతో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో సర్వీ సమాజ్ ట్రస్ట్ శేరిలింగంపల్లి అధ్యక్షుడు మనోజ్ చౌదరి, ప్రతినిధులు మంగిలాల్ పరిహరియా చౌదరి, వినోద్ చౌదరి, యాదవ్, రామరాజు, తదితరులు ఉన్నారు.

# సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ పిలుపు



**బూర్గంపాడు ఆగస్టు 25 నవభూమి:** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థుల సమస్యలపై చర్చించడం జరిగింది. భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలపై ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలని సేవాలాల్ సేన నాయకులు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 9న సేవాలాల్ సేన పది సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరం అడుగు పెడుతున్న శుభ సందర్భంగా దశాబ్ది ఉత్సాహాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర, జిల్లా, మండల, స్థాయిలో జెండా ఆవిష్కరణ చేయాలని నాయకులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి జరపల లాలు ప్రసాద్ నాయక్, విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు రాజు రాథోడ్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు వెంకన్న నాయక్, బాలసుబ్రహ్మణం నాయక్, వెంకట్ నాయక్, శ్రీను నాయక్, భాస్కర్ నాయక్, అన్విస్ నాయక్, రవి నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వనపర్తి జేఎన్టీయూలో ఎంఎస్ఎంఇ అవగాహన సదస్సు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 :** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) స్థాపన, అభివృద్ధి లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలీప్) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం చేపట్టిన రైజింగ్ అండ్ ఆక్సలరేటింగ్ ఎంఎస్ఎంఇ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా వనపర్తి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎస్. రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జేఎన్టీయూ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు ఉద్యోగాలు పొందడమే కాకుండా, స్వయం ఉపాధి సృష్టించే స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఛాన్సలర్ అన్నారు. డైరెక్టర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ విభాగం ప్రొఫెసర్ ఆర్. శ్రీదేవి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని అనుబంధ కళాశాలల్లో ఈ కార్యక్రమాలు జేఎన్టీయూ హైదరాబాదు ప్రోత్సాహంతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 15 మంది ఔత్సాహిక విద్యార్థులు తమ అంకుర, నూతన ఆలోచనలను ప్రదర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 500 అంకుర సంస్థలను ఏర్పాటు చేసి, వాటికి అవసరమైన శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అలీప్ అధ్యక్షురాలు, సీఈఓ కన్నెగంటి రమాదేవి, ఛీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ జహురుల్లా, వైస్ ప్రిన్సిపాల్ డా. బి.వి. రామ్ నరేష్ యాదవ్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సి.హెచ్. ఆశాజ్యోతి, ఇంక్యుబేషన్ మేనేజర్ ఎ. నవీన్ కృష్ణ, స్టార్టప్ ఫౌండర్ సాజీద్, సమన్వయకర్త వంశీ, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్ కావ్య పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ రెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు అందించిన సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

## లారీ కింద నలిగి తండ్రీకూతుళ్ల దుర్మరణం

**చేవెళ్ల-నవభూమి:** సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతుళ్లు దుర్మరణం చెందారు. పాఠశాల నుంచి ఇంటికి తిరిగి వెళుతుండగా లారీ రూపంలో వచ్చిన మృత్యువు వారిని కబళించింది. ఈ హృదయ విదారక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.రవీందర్ (32) తన కుమార్తె కృప (12)ను ద్విచక్ర వాహనంపై ఇంటికి తీసుకువెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కృప చేవెళ్లలోని గురుకుల పాఠశాలలో చదువుతోంది. పాఠశాల ముగిసిన తరువాత తండ్రి తన కుమార్తెను ఇంటికి తీసుకువెళుతుండగా ఈ దుర్ఘటన సంభవించింది. వారు ప్రయాణిస్తున్న మార్గంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ వారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.

# తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

**తల్లాడ, నవభూమి, ఆగష్టు 25:** తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మునుకూరు అప్పిరెడ్డి కుమార్తె , అల్లుడు ఎన్నారైలు సహకారంతో నిరుపేదలకు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు వందమందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిపల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, తల్లాడ రెండవ ఎస్ ఐ బానోత్ వెంకటేష్, గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు, వారి చేతుల మీదుగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ రోజుల్లో ఎదుటి వారికి సహాయం చేయాలనే భావన కలగడం ఇది మీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరగటం ఎంతో విశిష్టమైనదని వారు తెలిపారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ సభ్యులు విచ్చేసిన అతిథుల్ని శాలువాలతో సన్మానించుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ దాతలు సహకారంతో ఈ యొక్క మహోన్నతమైన సేవా కార్యక్రమాన్ని క్లబ్ చేతుల మీదుగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అలాగే అందరం కలిసి మునుముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన బ్రోచర్ లను ముఖ్య అతిథులు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్, షేక్ ముస్తఫా, మునుకూరి అప్పిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు, ఉపాధ్యక్షులు గురిజాల నారాయణరావు, షేక్ మేహరాజ్, సహాయ కార్యదర్శి రుద్రాక్ష నరసింహ చారి, సహాయ కార్యదర్శి అద్దంకి సురేష్, ప్రచార కార్యదర్శి గొడ్ల శ్రీనివాసరావు, కోశాధికారి గొల్లమందల నాగబాబు, ఉప కోశాధికారి మేడి రాంబాబు, శీలం కర్ణాకర్ రెడ్డి, పూల హనుమంతరావు, వాడవల్లి నాగేశ్వరరావు, మేడి యాకోబు, గుమ్మా నరేష్, తేల్లూరి చిన్న యేసు, అద్దంకి ప్రసాద్, పున్నం శ్రీనివాసరావు, మేడి బసవయ్య, ఇస్నేపల్లి బాబురావు, ఎన్ వెంకటకృష్ణ, తాళ్ల కర్ణాకర్, తోట నవీన్, సైదా తదితరులు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

















# మాజీ సర్పంచ్ వెంకట్రావమ్మ మృతి, పలువురి సంతాపం

**ఎర్రుపాలెం,నవభూమి, ఆగస్టు 25:**మండల పరిధి లోని శఖునవీడు గ్రామమాజీ సర్పంచ్ సూరనేని వెంకటరావమ్మ (69) ఆదివారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందారు.వెంకట్రావమ్మ భర్త సూరనేని రామకోటయ్య తాజా మాజీ వైస్ఎంపీపీ గాపనిచేశారు. వెంకట్రావమ్మమృతదేహాన్ని పలు పార్టీల నాయకులు సందర్శించి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతితెలిపారు.మృతురాలికి భర్త,వివాహితులైన ఇద్దరు కుమారులు కుమారులు ఉన్నారు.మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,చావా రామకృష్ణ, పసుపులేటి వెంకట నారాయణ,యరమల విజయభాస్కర రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,పంభి సాంబశివరావు,సిపిఎం నాయకులు దివ్వల వీరయ్య,తెలుగుదేశంనాయకులు జవ్వాజి భాస్కరరావు,వెంకటేశ్వరరెడ్డి, కిషోర్ రెడ్డి,సిపిఎం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య,ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, మొండితోక జయకర్,రంగశెట్టి కోటేశ్వర రావు,కరివేదు వెంకటేశ్వరరావు,గంటా శ్రీనివాసరావు,గంట తిరపతమ్మ,శీలం




ఉమామహేశ్వరి తదితర రాజకీయ నాయకులు,యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ జిల్లా,మండల బాధ్యులు మృత దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు.